క్లుప్తంగా

పుస్తక పఠనంపై అవగాహన ర్యాలీ



అవగాహనా ర్యాలీ చేస్తున్న దృశ్యం

నరసాపురం: పట్టణంలోని గ్రేడ్–1శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా బుధవారం పుస్తకాలు చదవాలి–విజ్ఞానం పెంపొందించుకోవాలి అనే నినాదంతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. గ్రంథాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకూ ర్యాలీ సాగింది. పుస్తకాలు చదవడం, గ్రంథాయాలల్లో గడపడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ర్యాలీ సాగారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ కేజీఎస్ఎల్ కుమారి మాట్లాడుతూ గురువారంతో శిక్షణ శిబిరం ముగుస్తుందని చెప్పారు. 40 రోజులపాటు జరిగిన శిక్షణ శిబిరానికిమంచి స్పందన వచ్చిందని చెప్పారు.

బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు

యలమంచిలి: బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ హెచ్చరించారు. పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పోడూరు మండలం మట్టపర్రు గ్రామంలో బి.రాజు అనే వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడనే సమాచారంపై బుధవారం దాడి చేయగా అతని వద్ద 6 మద్యం సీసాల దొరికాయన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని అతనిని అరెస్ట్ చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడిలో ఎస్సైలు పి.మహేష్, జి.రఘు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేత వెంకట కృష్ణ మృతి

పెనుగొండ: వల్లూరు వైఎస్సార్ సీపీ సీనియర్ నేత తంగెళ్ల వెంకట కృష్ణ(65) బుధవారం మృతి చెందారు. భార్య, కుమారుడు, కుమార్తె సంతానం, పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టతకు కృషి చేశారు. వెంకట కృష్ణ మృతి తీరని లోటని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వెంకట కృష్ణ మృతికి ఆచంట మండల సర్పంచ్ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, మండల కన్వీనరు జక్కంశెట్టి చంటి, ఎంపీటీసీ సభ్యురాలు ఏడిద రామలక్ష్మి, సొసైటీ మాజీ అధ్యక్షుడు నారిన వెంకట సత్యనారాయణ, నాయకులు పెచ్చెట్టి సత్యనారాయణ, కోట వెంకటేశ్వరరావు, ముత్యాల నాగేశ్వరరావు, కుసుమే సత్యనారాయణ, బులా ప్రసాద్ తదితరులు సంతాపం తెలిపారు.

మల్లీశ్వరికి సత్కారం



డాక్టర్ మల్లీశ్వరిని సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశంచౌక్): ప్రతిష్టాత్మకమైన ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్గా భీమవరంకు చెందిన డాక్టర్ చుండూరు మల్లీశ్వరి పదవీ బాధ్యతలు చేపట్టడం గొప్ప విశేషమని ది భీమవరం గైనకాలజీ సొసైటీ అధ్యక్షుడు డా సుంకర నరసవాణి, డాక్టర్ యిర్రింకి లక్ష్మి అన్నారు. భీమవరం స్పైస్ మ్యాజిక్ హాల్లో ది భీమవరం గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ నరసవాణి, డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, మల్లీశ్వరి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్గా పదవీ బాధ్యతలు చేపట్టడం మన జిల్లాకే గర్వకారణమని అన్నారు. అనంతరం డా.మల్లీశ్వరిని సత్కరించారు. కార్యక్రమంలో డా రమ్య, సీనియర్ స్త్రీల వైద్య నిపుణులు డా సుభాషిణి, డా జయకుమారి, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డా జె రామలక్ష్మి, డా స్వరాజ్య లక్ష్మి, డా మేళం జగదీశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ రామరాజుకు సత్కారం



భీమవరంలో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ రామరాజును సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: భీమవరం పట్టణానికి చెందిన వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గుంటూరి రామరాజు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అందుకున్న సందర్భంగా బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ అనేక రంగాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి బహుముఖ ప్రతిభ కనబరిచినందుకు ఎన్టీఆర్ స్మారక పురస్కారం అందించారన్నారు. తన సంపాదనలో 10 శాతం సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నానని కాలేజీలో బెస్ట్ ఎన్ఎసీసీ అవార్డు కూడా సాధించానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్యాబినెట్ సెక్రటరీ గాదిరాజు కృష్ణంరాజు, ట్రెజరర్ పాకలపాటి సీతారామరాజు, ఎస్ఎస్ఎన్రాజు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, జి అప్పలరాజు, ఎ యు భాస్కరరావు, కె చంద్రరావు, కె పాండురంగరాజు తదితరులు పాల్గొన్నారు.

వంచన పాలనపై ప్రజాగ్రహం

- వైఎస్సార్ సీపీ 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి అనూహ్య స్పందన
- భారీగా పాల్గొన్న పార్టీశ్రేణులు, ప్రజలు

నరసాపురం: ఎన్నికలకు ముందు వందలాది హామీలు.. బూటకపు వాగ్దానాలతో ప్రజలు నమ్మించి ఏడాదిగా సంక్షేమ ఫలాలు అందక, ఇటు అభివృద్ధి కానరాక అవస్థలు పడుతున్న ప్రజలకు అండగా ఏడాది వంచన పాలనపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బుధవారం వైఎస్సార్ సీపీ చేపట్టిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం నరసాపురంలో పూర్తి విజయవంతమైంది. వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు కదం తొక్కాయి. ప్రచండమైన ఎండను సైతం లెక్క చేయకుండా ప్రజల పక్షాన అండగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హామీల అమలు ఎప్పుడు? అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

పట్టణంలో భారీ నిరసన ర్యాలీ

ముదునూరి ప్రసాదరాజు నాయకత్వంలో ముందుగా పట్టణంలో భారీ నిరసన ర్యాలీ చేశారు. ఉదయమే రైల్వేస్టేషన్రోడ్డులో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయానికి పెద్దెత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. అక్కడి నుంచి నడుచుకుంటూ పట్టణంలో నిరసన ర్యాలీ చేశారు. పార్టీ జెండాలతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని పెద్ద ఎత్తున నివాదాలు చేస్తూ ప్రకాశంరోడ్డు, మూడుబొమ్మలసెంటర్, మున్సిపల్ కార్యాలయంరోడ్డు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ 2.50 కిలోమీటర్లు మేర ర్యాలీ సాగింది. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి అనంతరం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామలు అమలు చేయాలని కోరుతూ సబ్కలెక్టర్ కార్యాలయం ఏఓ పెద్దిరాజుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడీ రాజు, పార్టీ సీనియర్ నాయకులు చాగంటి సత్యనారాయణ, వైఎస్, షేక్ బులిమస్తామన్, బర్రి శంకరం, తిరుమాని నాగరాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కామన బుజ్జి, మండల అధ్యక్షుడు ఉంగరాల రమేష్, సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ బందన పూర్ణచంద్రరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చినిమిల్లి చందు. అందే భుజంగరావు, కావలి నాని, కాగిత సత్యవేణి, బళ్ల తాతాజీ, పతివాడ మార్కెండేయులు, దేవ రంజిత్కుమార్, భూసరపు జయ, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చిమిమిల్లి చందు, కౌన్సిలర్లు సఖినేటిపల్లి సురేష్, బొంతు రాజశేఖర్, యర్రా శ్రీను, సోమరాజు భరత్, జిల్లెళ్ల దిలీప్, సిర్రా కాంతమ్మ, కస్తూరి శ్రీను, ద్వారా ప్రకాష్, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, విన్నా ప్రకాష్, కేసీఆర్,గన్నాబత్తుల సందీప్, కాకిలేటి ఆనంద్,బిళ్ల బ్రదర్స్, శిరిగినీడి వెంకన్న, వల్లభాని శేఖర్, మల్లాడి బుజ్జి, సిరం దుర్గరాజు, నిప్పులేటి సత్యనారాయణ, నిడమోలు ఉమ, మాజీ ఏఎంసీ కొల్లాబత్తుల రవికుమార్, మొగల్తూరు మండల నాయకులు తెన్నేటి గిరి, కుక్కల కృష్ణమోహన్, పడవల సత్యనారాయణ, పాలా రాంబాబు, రేవు రాంబాబు, రేవు నారాయణ మూర్తి, పోతుల రమేష్, అనంత సుబ్రహ్మణ్యం, అల్లం చిన్న, కట్టా మూర్తి, కొత్తపల్లి దొరబాబు, నిప్పులేటి బోసు, మాజీ సర్పంచ్ చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సబ్కలెక్టర్ కార్యాలయ ఏఓ పెద్దిరాజుకు వినతిపత్రం ఇస్తున్న వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు, నాయకులు



'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న పార్టీ శ్రేణులు

ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు



తూర్పుపాలెం నుంచి ఆచంటకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు, పార్టీ శ్రేణులు



ఆచంట తహసీల్దారుకు హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: సూపర్ సిక్స్తో పాటు, 600 లకు పైగా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు హామీలు అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచారని మజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. వైఎస్సార్ సీపీ పిలుపు మేరకు బుధవారం ఆచంట నియోజకవర్గంలో వెన్నుపోటు దినం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు తూర్పుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులుతో సమావేశం నిర్వహించి చంద్రబాబు మోసాలను ప్రజలు గ్రహించారన్నారు. సమావేశం అనంతరం తూర్పుపాలెం నుంచి ఆచంట వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కచేరీ సెంటర్లో బైక్ ర్యాలీకి అనుమతులు లేవంటూ బైక్లు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పోలీసులు పార్క్ చేయించారు. కచేరీ సెంటర్ నుంచి కార్యకర్తలు, నాయకులు వందలాదిగా నినాదాలు చేసుకొంటూ తహసీల్దారు కార్యాలయం వరకూ పాదయాత్ర నిర్వహించారు. తహసీల్దారు కనకరాజుకు హామీలు అమలు చేయాలని వినతిపత్రం అందించారు. ఏడాది కాలం పూర్తి కావస్తున్నా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచారన్నారు. నీకు పదిహేను.. నీకు పదిహేను.. నీకు పద్దెనిమిది అంటూ నమ్మబలికి మోసం చేయడం వెన్నుపోటు అన్నారు. కార్యక్రమంలో వెన్నుపోటు దినం పరిశీలకుడు ఖండవెల్లి వాసు, ఎంపీపీలు పుతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), కేవీనారాయణ రెడ్డి(వాసు), జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, కర్రి గౌరీ సుభాషిణీ, రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, మండల కన్వీనర్లు గూడూరి దేవేంద్రుడు, పిల్లి నాగన్న, జక్కంశెట్టి చంటి, నల్లిమిల్లి వేణు ప్రతాప రెడ్డి, సర్పంచ్లు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, సుంకర సీతారామ్, జక్కంశెట్టి శ్రీరాములు, బోడపాటి బుల్లియ్య, గుబ్బల ఉషారాణీ వీర బ్రహ్మం, మట్టా కుమారి, బుర్రా రవికుమార్, ఇళ్ల చంద్ర కళ, కో–ఆప్సన్ సభ్యురాలు షేక్ రిజ్వానా ఉమర్ షరీఫ్, పార్టీ నాయకులు పోతుమూడి రామచంద్రరావు, కొవ్వూరి వేణు మాదవ రెడ్డి, పలివెల శ్రీను, పాలసత్తిరాజు, చిన్నం రామిరెడ్డి, పిల్లి రుద్ర ప్రసాద్, ముత్యాల నాగేశ్వరరావు, చిటికెన బాబీ, కేశర పల్లి గణపతి, దొంగ దుర్గా ప్రసాద్, అల్లం భాస్కర రెడ్డి, కీర్తి తాతాజీ, సుంకర నాగబాబు, కొవ్వూరి చిన్న, కాకిలేటి బాపిరాజు, తాడి సుబ్బిరెడ్డిచ, సాక సుబ్రహ్మణ్యం, రుద్ర రాజు శివాజీరాజు, చేకూరి సూరిబాబు, భూపతిరాజు శ్రీనివాసరావు, సుధీర్ రెడ్డి, చినమల్లం అప్పారావులు పాల్గొన్నారు.

బాబుకు వెన్నుపోటు వెన్నతో పెట్టిన విద్య



తహసీల్దార్కు వినతిపత్రం అందిస్తున్న గుడాల గోపి, నాగబాబు, చెల్లెం, తాతాజీ,వర్మ



ఎండను సైతం లెక్కచేయకుండా ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్న పార్టీ నాయకులు

పాలకొల్లు సెంట్రల్: వెన్నుపోటు అనేది చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యలాంటిదని పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. బుధవారం వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడిచినా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకపోవడంతో ప్రజలను నిలువునా నమ్మించి మోసం చేసిన బాబుకు కనువిప్పు కలగాలనే ఉద్దేశంతో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించి తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ అధికారం కోసం నాడు మామను వెన్నుపోటు పొడిచారని అలాగే అధికారంలో ఉన్నప్పుడు బీజేపీకి, జనసేనకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. మంచి జరిగితే అది ఏదైనా సరే నా వల్లే జరిగిందని సిగ్గులేకుండా చెప్పుకునే బాబు ఏ చెడు జరిగినా ప్రతిపక్షాల పైకి నెట్టడం బాగా అలవాటని అన్నారు. సంవత్సరం కాలం ముగిసినా ఇంకా జగన్ వల్లే ఈ పథకం ఇవ్వలేకపోతున్నామని ఆ పథకం అమలు చేయలేకపోతున్నామని గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చెల్లెం ఆనందప్రకాష్, గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, నడపన గోవిందరాజులు నాయుడు, కుమార దత్తాత్రేయవర్మ, కర్రా జయసరిత, యలమంచిలి ఎంపిపి యినకొండ ధనలక్ష్మి, యినకొండ రవి, కోరాడ శ్రీనివాస్, ఉచ్చుల స్టాలిన్, కొత్రపాటి వీరాస్వామి, పెన్మెత్స ఏసురాజు, మద్దా చంద్రకళ, జోగాడ ఉమామహేశ్వరరావు, పెచ్చెట్టి కృష్ణాజీ, బండి రమేష్, విన్స్టన్ బాబు, కుక్కల బాలచందర్, జోగి వెంకటేశ్వరరావు, వడ్లపాటి సురేష్, మామిడిశెట్టి చిట్టిబాబు, కోట రత్నరాజు, పెదపాటి పెద్దిరాజు, శంకరాపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎండను లెక్కచేయకుండా

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకూ కూటమి ప్రభుత్వానికి గుణపాఠం కలగాలంటే ప్రజాగళం వినిపించాల్సిందేనని జగనన్న ఇచ్చిన పిలుపు మేరకు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని ఎండను సైతం లెక్కచేయకుండా పార్టీ శ్రేణులు విజయవంతం చేశాయి. బుధవారం ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ యడ్లబజారు సెంటర్, చినగోపురం, పెదగోపురం, గాంధీబొమ్మల సెంటర్లు నుంచి బస్టాండ్ మీదుగా శనివారం సంత మార్కెట్ రోడ్డు నుంచి తహసీల్దార్ కార్యాలయానికి సుమారు మూడు కిలోమీటర్లు మేర పాదయాత్ర చేసుకుంటూ వచ్చారు. కొందరు ద్విచక్ర వాహనాలు వేసుకుని వస్తుంటే పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు ఆంక్షలు విధించినా సహనం పార్టీ కార్యకర్తలు నిరసన తెలిపారు.

ప్లాస్టిక్తో పర్యావరణానికి పెను ప్రమాదం



పర్యావరణంపై ప్రజలకు వివరిస్తున్న కళాజాత కళాకారులు

పాలకొల్లు సెంట్రల్: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి పెను ప్రమాదమని కళా నైపుణ్యం ద్వారా కళాజాత కళాకారులు ప్రశాంత్ కుమార్ బృందం ప్రచారం చేసింది. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల ప్రకారం ఏలూరు కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ కార్యాలయం పర్యవేక్షణలో జూన్ 5న పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకుని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై వివిధ సెంటర్లలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, యాంత్రిక జీవనంలో మన జీవన విధానాన్ని మెరుగుపరుచుకునే విధంగా అవలంభించాల్సిన అంశాలపై వివరించారు. మొక్కలను పెంచడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై పలు జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో కళాకారులు ఎం.ప్రశాంత్ కుమార్, ఎం.తిరుపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



పాలకొల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

యలమంచిలి: మున్సిపాలిటీలో ఆస్తి పన్ను పెంచాలని పాలకవర్గం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జేఎన్వీ గోపాలన్ డిమాండ్ చేశారు. ఆస్తి పన్నులను పెంచినందుకు నిరసనగా బుధవారం పాలకొల్లు పట్టణంలో సీపీఎం నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ ఈ పన్నుల పెంపుపై సీపీఎం తరఫున రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రంగా ప్రతిఘటించగా కేవలం కొత్తవి కొలుస్తున్నామని అబద్ధాలు చెబుతున్నారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయ్యిందని, ఎన్నికల సమయంలో సంపద సృష్టించి ప్రజలకు పథకాలు ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. తీరా అధికారం చేపట్టి ఏడాది గడచినా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలపై పన్నుల భారం వేయడం సమంజసం కాదన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ అదనపు ధరలను వసూలు చేస్తోందని విమర్శించారు. ఆస్తి పన్ను పెంపకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రూ.784 కోట్లు వసూలు చేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టిందని చెప్పారు. ర్యాలీలో సీపీఎం నాయకులు జవ్వాది శ్రీనివాస్, తానేటి బాలరాజు, బాతిరెడ్డి జార్జి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆచంటకు తరలిన వైఎస్సార్సీపీ శ్రేణులు



మార్టేరు నుంచి ఆచంట వెళ్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

పెనుమంత్ర: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు నాయకత్వంలో ఆచంట సెంటర్ నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి పెనుమంత్ర మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మార్టేరు సెంటరుకు చేరుకున్న నాయకులు, కార్యకర్తలు అక్కడినుంచి మోటార్ సైకిల్ పై ర్యాలీగా బయలుదేరి తూర్పు పాలెం వైఎస్సార్ సీపీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుతో కలిసి ఆచంట తహసిల్దార్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పెనుమంత్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు కర్రి గౌరీ సుభాషిణి, జిల్లా ఉపాధ్యక్షులు కర్రి రామలింగేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూడూరు దేవేంద్రుడు, రాష్ట్ర యువజన విభాగ నాయకులు కొవ్వూరి వేణుమాధవ్ రెడ్డి, నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరు బ్రహ్మేశ్వరరెడ్డి, తేతలు సుధీర్ రెడ్డి, వాసంశెట్టి కిరణ్ పాల్గొన్నారు.

దోమకాటుతో వ్యాధుల ముప్పు



మలేరియాపై అవగాహన చేస్తున్న డాక్టర్ ప్రతాప్కుమార్

పాలకొల్లు సెంట్రల్: చిన్న దోమకాటుతో పెద్ద వ్యాధులతో ముప్పు వాటిల్లుతుందని డాక్టర్ అద్దాల ప్రతాప్కుమార్ తెలిపారు. బుధవారం మలేరియా మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా వ్యాప్తిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దోమ కాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు పెరగకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వలు ఎక్కువగా ఉంటే దోమలు పెరుగుతాయన్నారు. ఎక్కడికక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమ కాటుకు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, బోధ వ్యాధి, మెదడువాపు వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుంది. ఎవరికైనా జ్వరం, చలి, ఒంటి నొప్పులు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.నవ్యజీవన్, గుడాల హరిబాబు, జి.బాలచంద్రుడు, పి.ఎలిజిబెత్, జి.ఉదయ్ చందర్, ఎస్కే అమలేశ్వరరావు, కె.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానం..వినోదం..ఆహ్లాదం

- గ్రంథాలయాల్లో ఉత్సాహంగా సాగిన వేసవి విజ్ఞాన శిబిరాలు
- పుస్తక పఠనంపై అవగాహన కలిగిందంటున్న విద్యార్థులు



గ్రంథాలయంలో యోగా చేస్తున్న చిన్నారులు

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థులకు వేసవి సెలవుల నేపథ్యంలో అన్ని గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు విజయవంతమయ్యాయి. ముఖ్యంగా విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించడంతో పాటు వారికి వివిధ అంశాల్లో ఈ విజ్ఞాన శిబిరాల్లో శిక్షణ ఇచ్చారు. వేసవిలో సెలవుల్లో ఈ ప్రత్యేక శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడ్డాయని తల్లిదండ్రులు చెబుతున్నారు. వేసవి సెలవుల్లో ఆటపాటలతో కాకుండా ఇలా గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం చేస్తే ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. ఏప్రిల్ 28న ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరాలు జూన్ 6, శుక్రవారంతో ముస్తాయి. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ తరగతుల్లో విజ్ఞానం, వినోదం, సాహిత్యం, చిత్రలేఖనం, యోగా, సంగీతం, నృత్యం, ఆటలు, ఆంగ్లభాష, నీతి కథలు, పేపర్ క్రాఫ్ట్, బుట్టలు అల్లిక, వంటి వాటిపై పట్టు సాధించేలా సంబంధిత రిటైర్డ్ శిక్షణా ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇచ్చాయి. ఈ శిక్షణలు కొత్తగా ఉండడంతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని రీసోర్స్పర్సన్లు చెబుతున్నారు.

ప్రతి వేసవిలో ప్రత్యేక శిక్షణ



వేసవి శిక్షణ శిబిరంలో రిటైర్డ్, ప్రస్తుత ఉపాధ్యాయులు వచ్చి శిక్షణ ఇస్తున్నారు. పిల్లల్లో కూడా నేర్చుకోవాలనే తపన కలగడం అభినందనీయం. ప్రతి వేసవిలో ఇలా శిబిరాలు నిర్వహిస్తున్నాం. శిక్షణకు వచ్చిన విద్యార్థులకు పలు విభాగాల్లో శిక్షణ ఇస్తున్నాం. వారిలో ఎవరికి ఏది ఆశక్తి ఉంటే దానిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. శిక్షణలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి సర్టిఫికెట్లు అందజేస్తాం.

– వి.శాంతకుమారి, గ్రంథాలయాధికారిణి, పాలకొల్లు

క్రమశిక్షణతో నేర్చుకున్నాం



సెలవులు ఇచ్చినప్పటి నుంచి ప్రతి రోజూ గ్రంథాలయానికి వస్తున్నాను. సెలవుల్లో ఆడుకోవడం కన్నా ఇక్కడ రోజు ఆటలు, యోగా, నీతి కథలు వంటివి ఎన్నో చెబుతున్నారు. పెద్దలతో ఎలా మాట్లాడాలి? క్రమశిక్షణతో ఉంటే ఎలా అభివృద్ధిలోకి వస్తారనే విషయాలను వివరించి చెబుతున్నారు.

– పి.నమ్రత లక్ష్మి, 7వ తరగతి